మీ గళం.. మా కలం...!

# నమస్తే హైదరాబాద్

తెలుగు దిన పత్రిక

www.namasthehyderabad.in

విలేకరులు కావలెను
నిత్యనూతనంగా వెలువడుతూ విశేష ప్రజాధరణ పొందుతున్న నమస్తే హైదరాబాద్ తెలుగు దినపత్రికకు తెలంగాణ రాష్ట్రం లోని అన్ని జిల్లా, మండల కేంద్రాలలో విలేకరులు కావలెను
సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం
Ph: 9912580066

రంగా రెడ్డి సంపుటి : 13 సంచిక :208 ఎడిటర్: గొడిశాల సోమయ్య గురువారం 26-12-2024 పేజీలు :4 వెల : 2రూ

## నేడు సీఎం రేవంత్ రెడ్డితో సినీప్రముఖుల భేటీ.



**నమస్తే హైదరాబాద్ :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సినీ ప్రముఖులు కలవనున్నారు. డిసెంబర్ 26న ఇండస్ట్రీలోని పలువురు ప్రముఖులు, దర్శకనిర్మాతలు సీఎం రేవంత్ రెడ్డితో సమావేశం కానున్నారని ఎఫ్?డీసీ ఛైర్మన్ దిల్ రాజ్ తెలిపారు. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్ ను నిర్మాత దిల్ రాజ్, నిర్మాత అల్లు అరవింద్ పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డిని టాలీవుడ్ పెద్దలు కలవనున్నట్లు ప్రకటించారు దిల్ రాజ్. ఈ భేటీకి సంబంధించి ఇప్పటికే సీఎంవో నుంచి సైతం అనుమతి లభించిందని అన్నారు. ఇప్పటికే బాలుడు శ్రీతేజ్ కుటుంబానికి రూ. 2 కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. అల్లు అర్జున్ రూ. 1 కోటి.. డైరెక్టర్ సుకుమార్ రూ. 50 లక్షలు.. పుష్ప నిర్మాతలు రూ. 50 లక్షలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఈ సమావేశానికి టాలీవుడ్ నుంచి మెగాస్టార్ చిరంజీవి, వెంకటేష్, అల్లు అరవింద్, పలువురు నిర్మాతలు, దర్శకులు.. ప్రభుత్వం నుంచి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కోమటిరెడ్డి, ఉత్తమ్, దామోదర రాజనర్సింహతోపాటు మరికొందరు ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలుస్తోంది. ఈ సమావేశంలో తాజా పరిణామాలు, సినిమా పరిశ్రమ సమస్యలు, ఇండస్ట్రీ అభివృద్ధిపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఇండస్ట్రీకి, ప్రభుత్వానికి మధ్య వారధిగా తాను ఉంటానని దిల్ రాజు అన్నారు.

సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన ఇండస్ట్రీలో రేవతి అనే మహిళ మరణించిన సంగతి తెలిసిందే. ఆమె కొడుకు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడగా.. కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. బుధవారం దిల్ రాజు, అల్లు అరవింద్.. శ్రీతేజ్ ను పరామర్శించారు. అతడి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. శ్రీతేజ్ తొందరగా కోలుకుంటున్నాడని.. 72 గంటల నుంచి వెంటిలేటర్ లేకుండా ఉన్నాడని నిర్మాత దిల్ రాజు తెలిపారు. అయితే సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన కేసులో టాలీవుడ్ హీరో అల్లు అర్జున్ ను ఇదివరకే పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రస్తుతం బన్నీ మధ్యంతర బెయిల్ పై బయటకు వచ్చారు.

## శ్రీతేజ్ కుటుంబానికి రూ.2 కోట్ల సాయం..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, డిసెంబర్ 25: సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో గాయపడి చికిత్స పొందుతున్న శ్రీతేజ్ కుటుంబానికి భారీ సాయం ప్రకటించారు అల్లు అరవింద్. రూ. 2 కోట్ల సాయం అందించనున్నట్లు ప్రకటించారు. ఇందుకు సంబంధించిన చెక్‌ను దిల్‌రాజ్‌కు అందజేశారు. ఈ మొత్తం సాయంలో అల్లు అర్జున్ రూ. కోటి, సుకుమార్ రూ. 50 లక్షలు, మైత్రీ మూవీస్ తరఫున రూ. 50 లక్షలు అందజేశారు.బుధవారం మధ్యాహ్నం సమయంలో ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ దిల్‌రాజ్, అల్లు అరవింద్, మరికొందరు సినీ ప్రముఖులు కిమ్స్‌లో చికిత్స పొందుతున్న శ్రీతేజ్‌ను, అతని కుటుంబాన్ని కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని ప్రకటించారు. కిమ్స్‌లో మీడియాతో మాట్లాడిన అల్లు అరవిందద్.. శ్రీతేజ్ కుటుంబానికి రూ. 2 కోట్ల ఆర్థిక సాయం ప్రకటించారు. ఇందుకు సంబంధించిన చెక్‌ను దిల్‌రాజ్‌కు అందజేశారు. ఇదిలాఉంటే.. ఇప్పటికే అల్లు అరవింద్ రూ. 10 కోట్ల డీడీ పంపినట్లు శ్రీతేజ్ తండ్రి ప్రకటించారు. అలాగే కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రూ. 25 లక్షలు, మైత్రీ మూవీ మేకర్స్ రూ. 50 లక్షలు అందజేసినట్లు ఆయన తెలిపారు.

## "ఆ సాన్నిహిత్యం, ఆ ప్రేమ నా అదృష్టం.."

**నమస్తే హైదరాబాద్ :** డిసెంబర్ 25న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి. ఈ ప్రత్యేక సందర్భంలో ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఆయన పద్యాల్లోని బోల్డ్ లైన్లను గుర్తు చేసుకున్నారు. నేనెందుకు బతికాను, మంచి మనసుతోనే చనిపోతాను.. మళ్లీ వస్తామో.. రాముా తెలియని ఈ ప్రయాణానికి ఎందుకు భయపడాలి? అటల్ జీ ఈ మాటలు ఎంత ధైర్యంగా, ఎంత బలం ఉన్నాయి? అటల్ జీ మార్చ్‌కు భయపడలేదు. అలాంటి వ్యక్తిత్వం గల ఆయన ఎవరికీ భయపడలేదు.ఆయన ఎప్పుడు చెప్పేవారు, జీవితం ఈరోజు ఇక్కడితో ఆగిపోదు.. సంచార శిబిరంలాంటిది. రేపు ఎక్కడికి పోతుందో, రేపటి ఉదయం ఎవరికి తెలుసు? ఈరోజు ఆయన మనమధ్య ఉండి ఉంటే తన పుట్టిన రోజున కొత్త ఉషస్సును చూసేవాడిని అంటూ ప్రధాని మోదీ భావోద్వేగంగా రాసుకున్నాడు. అతను నన్ను పిలిచి అంక్వార్‌లో కూర్చోబెట్టిన ఆ రోజు నేను మర్చిపోలేను. ఆ తర్వాత వీపుపై బలంగా కొట్టారు. మోదీపై వాజ్‌పేయికి ఉన్న ప్రేమను గుర్తు చేసుకుంటూ, ఆ ఆప్యాయత.. ఆ ప్రేమ%ె% తన జీవితంలో గొప్ప అదృష్టమని ప్రధాని మోదీ రాశారు.రాజకీయ అస్థిరత సమయంలో అటల్ బిహారీ వాజ్‌పేయి నాయకత్వాన్ని ప్రధాని మోదీ ప్రశంసించారు. 21వ శతాబ్దపు భారతదేశాన్ని శతాబ్దంగా మార్చడానికి తన %చీణూ% ప్రభుత్వం తీసుకున్న చర్యలు దేశానికి కొత్త దిశను, కొత్త ఊపును ఇచ్చాయని అన్నారు. 1998లో ప్రధానమంత్రిగా అటల్ బిహారీ వాజ్‌పేయి బాధ్యతలు స్వీకరించినప్పుడు దేశమంతా రాజకీయ



అస్థిరత చుట్టుముట్టింది. 9 ఏళ్లలో దేశం నాలుగు సార్లు లోక్‌సభ ఎన్నికలను చవిచూసింది. ఈ ప్రభుత్వం కూడా తమ అంచనాలను నెరవేర్చలేదోనని ప్రజలు అనుమానం వ్యక్తం చేశారు. అటువంటి సమయంలో, అటల్ బిహారీ వాజ్‌పేయి, సాధారణ కుటుంబం నుండి వచ్చిన, దేశానికి స్థిరత్వం, సుపరిపాలన నమూనాను అందించారు. భారతదేశానికి కొత్త అభివృద్ధి హామీ ఇచ్చారు. ఐటీ, టెలికమ్యూనికేషన్ రంగంలో భారత్ పుంజుకుంది.

2లో

## దాని వెనుకనున్న మతలబేంటో సీఎం బయటపెట్టాలి



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్, డిసెంబర్ 25: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్‌కి కాంగ్రెస్ పార్టీ చేసిన పాపం పోవాలంటే.. లోక్‌సభలో ప్రతి పక్ష నేత, ఎంపీ రాహుల్ గాంధీ వంచ తీర్థాలు తిరగాలని కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. అలాగే హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దర్శించుకోవాలని ఆయన అభిప్రాయపడ్డారు. అప్పుడు కానీ వీరు చేసిన పాపం పోదని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. అయితే అంబేద్కర్ విగ్రహాన్ని బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పెట్టారని అంతా అంటున్నారని.. ఇది ప్రజల నగదుతో ఏర్పాటు చేసిందని వివరించారు. బుధవారం హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వాజపేయ్ శత జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ.. హీరో అల్లు అర్జున్ ఇష్యూ అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి చర్చించాల్సిన అవసరం అయితే లేదన్నారు. దీని వెనుక ఉన్న మతలబేంటో బయట పట్టాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని కేంద్ర మంత్రి బండి సంజయ్ డిమాండ్ చేశారు.

## తెలంగాణలో మళ్లీ వీఆర్వో వ్యవస్థ..




**నమస్తే హైదరాబాద్ :** రాష్ట్రంలో మళ్లీ వీఆర్వో వ్యవస్థ రానుంది. గ్రామ స్థాయిలో రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్.. ప్రతీ తెలంగాణలో గ్రామ రెవెన్యూ అధికారులను మళ్లీ నియమించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. ఇప్పటికే ధరణి స్థానంలో భూ భారతిని తీసుకువచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం.. అందుకు గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలంగా ఉండాలని యోచిస్తోంది. ఈ నేపథ్యంలోనే మళ్లీ గ్రామస్థాయిలో రెవెన్యూ అధికారులను నియమించేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ప్రతి గ్రామంలో రెవెన్యూ సిబ్బంది అందుబాటులో ఉండేలా జూనియర్ రెవెన్యూ అధికారి-జేఆర్ఓ పేరుతో పోస్టులను భర్తీ చేయనున్నట్లు సమాచారం. ఇక రాష్ట్రంలో మొత్తం 10911 రెవెన్యూ గ్రామాలు ఉండగా.. ప్రతి గ్రామానికి ఒక జేఆర్ఓను నియమించాలని భావిస్తోంది.

అయితే ఈ జేఆర్ఓ పోస్టులను భర్తీ చేసేందుకు గతంలో వీఆర్వోలు, వీఆర్ఏలుగా పనిచేసి.. ఆ వ్యవస్థను గత బీఆర్ఎస్ సర్కార్ రద్దు చేసిన తర్వాత ఇతర శాఖల్లోకి పంపించిన వారి నుంచి ఆప్షన్లు తీసుకోవాలని రేవంత్ సర్కార్ నిర్ణయించింది. ఈ మేరకు భూ పరిపాలన ప్రధాన కమిషనర్-

2లో

## ఫార్ములా ఈ రేస్ కేసులో కీలక పరిణామం..



**నమస్తే హైదరాబాద్ :** హైదరాబాద్ ఫార్ములా-ఈ రేస్ కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ప్రభుత్వం తరఫున మున్సిపల్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ స్టేట్‌మెంట్‌ను ఏసీబీ అధికారులు రికార్డు చేశారు. సుమారు 7 గంటల పాటు ఆయన్ను సుదీర్ఘంగా విచారించి.. స్టేట్‌మెంట్ రికార్డు చేసుకున్నారు. అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ మౌఖిక ఆదేశాలతోనే నిధులు బదిలీ అయినట్లు స్టేట్‌మెంట్‌లో ఆయన వెల్లడించారు. ఈ స్టేట్‌మెంట్ ఆధారంగా కేటీఆర్, సీనియర్

2లో

## అల్పపీడనం ఎఫెక్ట్..

**నమస్తే హైదరాబాద్ :** బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతోంది. 24 గంటల్లో అల్పపీడనం బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.. ప్రస్తుతం పశ్చిమ మధ్య %-% నైరుతి బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం కొనసాగుతుందని.. క్రమంగా బలహీనపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.. అల్పపీడన ప్రభావంతో రానున్న మూడు రోజుల పాటు తెలుగు రాష్ట్రాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తాయని తెలిపారు.. అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు, భారీ వర్షాలు కురిసే

2లో

## “ఆ సాన్నిహిత్యం, ఆ ప్రేమ నా అదృష్టం..”

వాజ్‌పేయి అటువంటి నాయకుడని, ఆయన ప్రభావం నేటికీ స్థిరంగా ఉందని ప్రధాని మోదీ అన్నారు. ఆయన భావి భారత దార్శనికుడు. ఐటి, టెలికమ్యూనికేషన్ మరియు టెలికమ్యూనికేషన్ ప్రపంచంలో ఆయన ప్రభుత్వం దేశాన్ని వేగంగా ముందుకు తీసుకెళ్లింది. ఆయన హయాంలో సాంకేతికతను సామాన్యులకు అందుబాటులోకి తెచ్చే పనిని ఎన్డీయే ప్రారంభించింది. భారతదేశంలోని మారుమూల ప్రాంతాలను పెద్ద నగరాలతో అనుసంధానించడానికి విజయవంతమైన ప్రయత్నాలు జరిగాయి.

వాజ్‌పేయి హయాంలో ప్రారంభించి దేశంలోని మెట్రోపాలిటన్ నగరాలను అనుసంధానం చేసిన బంగారు చతుర్భుజి పథకం ఇప్పటికీ ప్రజల జ్ఞాపకాల్లో చెరగనిదని ప్రధాని మోదీ అన్నారు. స్థానిక కనెక్టివిటీని పెంచడానికి, %చీణూ% సంకీర్ణ ప్రభుత్వం కూడా ప్రధాన మంత్రి గ్రామ్ సడక్ యోజన వంటి కార్యక్రమాలను ప్రారంభించింది. ఢిల్లీ మెట్రో ఆయన హయాంలో ప్రారంభమైంది. మన ప్రభుత్వం నేడు ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాల ప్రాజెక్టుగా విస్తరిస్తోంది. అటువంటి ప్రయత్నాల ద్వారా, వాజ్‌పేయి ఆర్థిక పురోగతికి కొత్త బలాన్ని అందించడమే కాకుండా, సుదూర ప్రాంతాలను ఒకదానితో ఒకటి అనుసంధానించడం ద్వారా భారతదేశ ఐక్యతను కూడా బలోపేతం చేశారని మోదీ కొనియాడారు.

## ఫార్ములా ఈ రేస్ కేసులో కీలక పరిణామం..

ఐఏఎస్ అరవింద్ కుమార్‌లకు ఏసీబీ అధికారులు నోటీసులు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. నేడో రేపో వారికి నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉంది.

## అల్పపీడనం ఎఫెక్ట్..

అవకాశం ఉంది. అలాగే రాబోయే ఐదు రోజులు కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేశారు..తీవ్ర అల్పపీడనం ప్రభావంతంతో ఏపీలోని శ్రీకాకుళం, విజయనగరం, మన్యంతో పాటు.. నెల్లూరు జిల్లాలకు భారీ వర్ష సూచన చేసింది వాతావరణ శాఖ.. 24 గంటల్లో కోస్తాలో తేలిక నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది. మత్స్యకారులు వేటకు వెళ్లొద్దని అధికారుల సూచించారు. ప్రధాన ఓడ రేవుల్లో మూడో నెంబర్ ప్రమాద హెచ్చరిక జారీ చేశారు.

అల్పపీడన ప్రభావంతో ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా వర్షం కురుస్తోంది. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. కోతకు వచ్చిన వరి పంట నీటిపాలవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. గుంటూరు, పల్నాడు జిల్లాలో ప్రత్తి పంటకు భారీ నష్టం వాటిల్లింది. ప్రభుత్వమే ఆదుకోవాలి రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

తెలంగాణలో..మరోవైపు తెలంగాణపై అల్పపీడన ప్రభావం పడింది. ఉమ్మడి వరంగల్, ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అకాల వర్షం కురిసింది. కొనుగోలు కేంద్రాల దగ్గరకు తెచ్చిన రైతుల ధాన్యం తడిసి ముద్దవడంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. కోనుగోలు కేంద్రాల దగ్గర ధాన్యం కోనుగోళ్లు స్పీడ్ అప్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## తెలంగాణలో మళ్లీ వీఆర్వో వ్యవస్థ..

సీసీఎల్ఏ నవీన్ మిత్తల్ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లకు ఉత్తర్వులు జారీ చేశారు. వీఆర్వో వ్యవస్థ రద్దుకు ముందు గతంలో ఆ ఉద్యోగాల్లో పనిచేసినవారు.. వీఆర్ఏలుగా పనిచేస్తూ వివిధ శాఖల్లోకి డిప్యూటేషన్ మీద పంపించిన వారికి ఈ జేఆర్ఓ నియామకాల్లో ప్రాధాన్యత ఉంటుందని అధికార వర్గాలు తెలిపాయి. ఇక డిగ్రీ అర్హత కలిగి గతంలో వీఆర్వో, వీఆర్ఏలను పనిచేసిన వారిని నేరుగా ఈ పోస్టుల కోసం రెవెన్యూ శాఖలోకి తీసుకోనున్నట్లు తెలుస్తోంది.అయితే రాష్ట్రంలో 3600 మంది వీఆర్వోలు.. 2వేల మంది వరకు వీఆర్ఏలు ఉండగా.. వారిని వివిధ శాఖలకు పంపించారు. వీరు పోనూ మిగతా 5300 పోస్టులను ఏ విధంగా భర్తీ చేయాలన్న దానిపై ప్రస్తుతం ప్రభుత్వం సమాలోచనలు జరుపుతోంది. ఇంటర్మీడియట్ పూర్తిచేసిన వారు.. మరీ ముఖ్యంగా ఇంటర్మీడియట్‌లో మ్యాథ్స్ చదివిన వారిని కూడా నేరుగా ఈ జేఆర్ఓ పోస్టుల్లోకి తీసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. అంతేకాకుండా వీరిలో కొందర్ని నేరుగా సర్వేయర్లుగా నియమించే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలోనే ఇంటర్ పూర్తి చేసిన వీఆర్వోలు, వీఆర్ఏలను సర్వేయర్లుగా నియమించే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఇలా నేరుగా భర్తీ చేసే జూనియర్ రెవెన్యూ అధికారి, సర్వేయర్ పోస్టులు పోగా మిగిలిన వాటిని రాతపరీక్ష నిర్వహించి భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. గతంలో వీఆర్వోలు, వీఆర్ఏలుగా పనిచేసిన వారు.. ఈ పోస్టులకు మళ్లీ రావడానికి సుముఖత వ్యక్తం చేస్తేనే వారినే జూనియర్ రెవెన్యూ అధికారులుగా నియమించనున్నట్లు తెలుస్తోంది. 2022 కు ముందు తెలంగాణలో 5 వేల మందికిపైగా వీఆర్వోలు ఉండేవారు. రెవెన్యూ శాఖలో పెరిగిపోతున్న అవినీతిని కట్టడి చేసేందుకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. ఏకంగా వీఆర్వో వ్యవస్థను రద్దు చేస్తూ సంచలన నిర్ణయం తీసుకుంది. అప్పటివరకు వీఆర్వోలుగా పనిచేస్తున్నవారిని వివిధ ప్రభుత్వ శాఖల్లోకి డిప్యూటేషన్‌పై పంపించింది. దాదాపు 70 మంది వీఆర్వోలు కోర్టును ఆశ్రయించగా వారంతా ప్రస్తుతం రెవెన్యూ శాఖలోనే కొనసాగుతున్నారు. మిగతా వారంతా వివిధ ప్రభుత్వ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్లు, రికార్డ్ అసిస్టెంట్లుగా పంపించేశారు.

## మల్లారెడ్డా మజాకా..



మల్లారెడ్డి.. ఈ పేరు తెలియని వారు ఎవరు ఉండరు.. పాలమ్మిన, పూలమ్మిన అనే డైలాగ్‌తో పాపులర్ అయిన మాజీ మంత్రి మల్లారెడ్డి నిత్యం ఎదో విధంగా వార్తల్లో నిలుస్తూ ఉంటారు. ఒక్కొసారి అయన మాట్లాడినా మాటలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారుతుంటాయి. కొన్నిసార్లు ఆయన డైలాగ్‌లు నెటింట్లో చక్కర్లు కొడుతుంటాయి. దీంతో ఆయన ఏం చేసిన సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటారు. వివిధ వేడుకల్లో పాల్గొని డ్యాన్స్‌లతో మల్లారెడ్డి దుమ్ము దులుపేస్తాడు. తాజాగా మల్లారెడ్డి జిమ్‌లో కసరత్తులు చేస్తున్న వీడియోను తన జిమ్ ట్రైనర్ సోషల్ మీడియాలో షేర్ చేశాడు. అందులో మల్లారెడ్డి జిమ్‌లో తెగ కష్టపడుతూ కనిపించాడు. ప్రస్తుతం దానికి సంబంధించిన వీడియో వైరల్ అవుతుంది.

## కడవెండి గ్రామంలో ఘనంగా క్రిస్టమస్ వేడుకలు:

దేవరుప్పుల (నమస్తే హైదరాబాద్)దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో హెూలీ ఫైర్ మినిస్ట్రీ చర్చి క్రిస్టమస్ ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా. బుధవారం చర్చిలో భక్తులు మరియు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రార్థనలు చేసారు. పాస్టర్ ప్రాసన్న పాల్. మరియు సునప్ జీ.క్రిస్టమస్ కేకును కట్ చేసి అనంతరం ఏసుక్రీస్తు జననం.శాంతి మార్గం నిను వలె నీ పొరుగు వారిని ప్రేమించాలి అని క్రిస్తు వాక్య బోధనలు చేసారు. ఈ వేడుకలలో సంఘస్తులు విజయ్ కుమార్. రాములు. పవన్ కుమార్.సుధాకర్.శ్రీనివాస్.సోమయ్య. బి ఆర్ ఎస్ మండల నాయకులు కత్తుల సుధాకర్ పాల్గొన్నారు



## రాక్ చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న పీఏసి చైర్మన్, ఎమ్మెల్యే గాంధీ



నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి : మియాపూర్ డివిజన్ పరిధిలోని బికె ఎన్క్లేవ్ కాలనీలో ఉన్న రాక్ చర్చి లో క్రిస్టమస్ పర్వదిన సందర్భంగా నిర్వహించిన క్రిస్టమస్ వేడుకలలో క్రైస్తవుల సమక్షంలో పాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేసిన తదనంతరం పాస్టర్ల తో కలిసి పీఏసిచైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ క్రిస్మస్ కేక్ ను కట్ చేసి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ స్వామి నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ ,గంగాధర్, ప్రసాద్,అమరెందర్ రెడ్డి , క్రైస్తవవులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్, జెరిపేటి జైపాల్

నమస్తే హైదరాబాద్, శేరిలింగంపల్లి : నియోజకవర్గం పరిధిలోని మాదాపూర్ డివిజన్ ఖానామెట్ వీకర్ సెక్షన్ లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఎంబీసీ చైర్మన్ జెరిపేటి జైపాల్ తో కలిసి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్ధనలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్, మహిపాల్ యాదవ్, కృష్ణ గౌడ్, గంగల గణేష్ యాదవ్, మన్నెపల్లి సాంబశివ రావు, డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్, భ్రమయ్య యాదవ్, కృష్ణ నాయక్, కేశవులు, రమేష్ నాయక్, కృష్ణ ముదిరాజ్, సుధాకర్లు పాల్గొన్నారు



## శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి,ఇంచార్జ్ ఝాన్సీ రెడ్డి.





దేవర్పుల(నమస్తే హైదరాబాద్) పాలకుర్తి మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో స్వామి వారిని ప్రత్యేకంగా దర్శించుకొని పూజలు చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ఇన్చార్జ్ ఝాన్సీ రెడ్డి దంపతులు

ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులకు సంప్రదాయ ప్రకారం పూర్ణకుంభ స్వాగతం పలికారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించాక, స్వామివారికి అభిషేకం మరియు ఆరాధన చేయడంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఈ ఆలయం పాలకుర్తి ప్రాంతంలో ఆధ్యాత్మిక కేంద్రంగా మాత్రమే కాకుండా, సంస్కృతీ సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోందని చెప్పారు, భక్తులు ఇక్కడకు విచ్చేసి స్వామివారి ఆశీర్వాదాలను పొందడం తాము సంతోషంగా చూస్తామని అన్నారు.

ఆలయ అభివృద్ధి, అవసరమైన మౌలిక వసతుల కల్పన కోసం తాను ప్రత్యేక శ్రద్ధ చూపుతానని హామీ ఇచ్చారు, దేవాలయ ప్రాంగణం పునరుద్ధరణకు ప్రభుత్వ సహాయం అందించేందుకు తగిన చర్యలు తీసుకుంటానన్నారు, ఈ ప్రాంత ప్రజల శ్రేయస్సు కోసం, ఆలయంతోపాటు ప్రాంతీయ అభివృద్ధి కార్యకలాపాలను ముందుకు తీసుకువెళ్లాలని తన సంకల్పాన్ని ప్రకటించారు.

అలాగే ఆలయ అర్చకులు మరియు అధికారులు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలియజేశారు. స్వామివారి సేవలో భాగస్వామ్యం కావడం అదృష్టమని, వారి అభివృద్ధి పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ చూపడం ఆలయానికి గౌరవమని చెప్పారు.

ఈ కార్యక్రమంలో.మండల నాయకులు, స్థానిక ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మికతతో పాటు సందడి వాతావరణాన్ని కలిగించింది.

## సినిమా



# శివన్న ఆరోగ్యంపై అప్డేట్ ఇచ్చిన కూతురు నివేదిత..





అమెరికాలోని మియామీ క్యాన్సర్ సెంటర్‌లో శివరాజ్‌కుమార్‌కు ఈరోజు శస్త్రచికిత్స జరిగింది. శస్త్ర చికిత్స విజయవంతమైందని, సర్జరీ చేసిన వైద్యుడు మురుగేష్ స్వయంగా వీడియో తీసి శివన్న ఆరోగ్యంపై సమాచారం అందించారు. ఇక తాజాగా శివన్న చిన్న కుమార్తె నివేదిత తన తండ్రి ఆరోగ్యం గురించి సమాచారాన్ని పంచుకుంది. ఈ సందర్భంగా అభిమానులతో సహా చాలా మందికి కృతజ్ఞతలు తెలిపింది. 'దేవుడి దయ వల్ల మా నాన్న సర్జరీ విజయవంతంగా పూర్తయింది. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉంది. దీనికి ప్రధాన కారణం మియామి హెల్త్ కేర్‌లోని వైద్య బృందం అందించిన అసాధారణమైన వైద్య సేవలు. ఈ సర్జరీలో మాకు అన్ని విధాలా సహకరించిన మురుగేశన్ మనోహరన్ కు మా హృదయపూర్వక ధన్యవాదాలు. ఈ ప్రయాణంలో నాన్న చూపిన ధైర్యం, ఈ సవాళ్లను ఎదుర్కోవడంలో వారు చూపిన స్థైర్యం మనందరికీ ఆశను, ధైర్యాన్ని నింపింది. అభిమానులకు, కుటుంబ సభ్యులకు, మిత్రులకు, మీడియా సభ్యులందరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. మీ అందరి ప్రేమ, ప్రార్థనలు, ఆశీర్వాదాలు మాకెంతో బలాన్ని ఇచ్చాయి. మీరందరూ చూపుతున్న ప్రేమాభిమానాలే మాకు ముందుకు సాగడానికి శక్తినిచ్చాయి. ఇందుకు మేము ఎప్పటికీ మీకు రుణపడి ఉంటాం. నాన్న ఎప్పుడు పూర్తిగా కోలుకుంటారు? డిశ్చార్జ్ అవుతారన్నది రాబోయే రోజుల్లో తెలియజేస్తాము. మీ ప్రార్థనలతో మమ్మల్ని ఆశీర్వదించమని మేము మిమ్మల్ని అభ్యర్థిస్తున్నాము, ధన్యవాదాలు' నివేదిత శివరాజకుమార్ చెప్పుకొచ్చారు. శివరాజ్ కుమార్ మూత్రాశయ క్యాన్సర్‌తో బాధపడుతూ కొద్ది రోజుల క్రితం చికిత్స నిమిత్తం అమెరికా వెళ్లారు. శివన్న అమెరికా వెళ్లే సమయంలో సినీ పరిశ్రమకు చెందిన పలువురు ప్రముఖులతో పాటు పలువురు అభిమానులు ఆమె ఇంటికి చేరుకుని ఆమెకు వీడ్కోలు పలికారు. ఈరోజు (డిసెంబర్ 25) శస్త్రచికిత్స జరుగుతుందని తెలియడంతో బెంగళూరు, మైసూర్, చామరాజనగర్, బెల్గాం, బళ్లారితో పాటు పలు ప్రాంతాల్లోని శివన్న అభిమానులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, మృత్యుంజయ హోమం, అన్నదాన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అభిమానుల ప్రార్థన మేరకు శివన్నకు సర్జరీ విజయవంతంగా పూర్తయి విశ్రాంతి తీసుకునే సమయం వచ్చింది. అమెరికా వెళ్లేముందు స్వయంగా శివరాజ్ కుమార్ చెప్పినట్లుగా వచ్చే నెల అంటే జనవరి 25న కర్ణాటకకు తిరిగి వస్తానన్నారు. అప్పటి వరకు అమెరికాలోనే ఉంటాడు. అమెరికాలో శివన్నతో పాటు గీతా శివరాజ్ కుమార్, కుమార్తె నివేదిత, రాష్ట్ర విద్యాశాఖ మంత్రిగా ఉన్న శివన్న కోడలు మధు బంగారప్ప ఉన్నారు.

# మధుమేహం బాధితులకు అద్భుత ఫలం..!



ప్యాషన్ ఫ్రూట్.. దీనినే కృష్ణా పండు అని కూడా అంటారు. ఈ పాషన్ ఫ్రూట్ లోపల గుజ్జు, గింజలతో నిండి ఉంటుంది. పై తొక్క మాత్రం గట్టిగా చూసేందుకు కాస్త మారేదు కాయకు దగ్గరగా ఉంటుంది. రుచిలో అద్భుతంగా ఉండే ఈ పండు ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. ఈ పండులో 500 కంటే ఎక్కువ రకాలు ఉన్నాయని తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. ఈ పండులో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. దీన్ని తినడం వల్ల బ్లడ్ షుగర్, ఊబకాయం వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు వంటి అనేక పోషకాలు పుష్కలంగా ఉన్న పాషన్ ఫ్రూట్ తినడం వల్ల చాలా ప్రయోజనాలు ఉన్నాయి. ఇది రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది, బరువు తగ్గడంలో సహాయపడుతుంది. గుండెను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో ఉంచుతుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. దీని కారణంగా చక్కెర పెరగదు. దీనితో పాటు, ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది శరీరంలో ఇన్సులిన్ స్థాయిని అదుపులో ఉంచుతుంది.

ప్యాషన్ ఫ్రూట్‌లో పొటాషియం, ఎలక్ట్రోలైట్స్ ఉంటాయి. ఇవి గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. ఇది కాకుండా, ఇందులో ఉండే ఫైబర్ మంచి కొలెస్ట్రాల్‌ను పెంచడంలో, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడుతుంది. ఇటువంటి సమ్మేళనాలు పాషన్ ఫ్రూట్ విత్తనాలలో లభిస్తాయి. ఇవి సరైన రక్త ప్రసరణను నిర్వహిస్తాయి. ఇందులో ఉండే పిసెటానాల్, స్కిర్పుసిన్ బి అనే సమ్మేళనం గుండె జబ్బుల నుండి ఉపశమనం కలిగిస్తుంది. రక్త ప్రసరణను సక్రమంగా నిర్వహిస్తుంది.

పాషన్ ఫ్రూట్‌లో విటమిన్ ఎ, సి మరియు బీటా కెరోటిన్ వంటి పోషకాలు ఉన్నాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. తద్వారా అనేక వ్యాధుల నుండి ఉపశమనం పొందుతాయి. ప్యాషన్ ఫ్రూట్‌లో చాలా యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీన్ని తీసుకోవడం ద్వారా, శరీరంలోని జీవక్రియ వేగంగా జరుగుతుంది, ఇది ఆహారాన్ని జీర్ణం చేయడంలో సహాయపడుతుంది మరియు బరువును అదుపులో ఉంచుతుంది.

# పసిడి ధరలు తగ్గుతాయా? పెరుగుతాయా?



భారత్‌లో పసిడి ధరలు గత కొన్ని నెలలుగా తీవ్ర హెచ్చు తగ్గులను ఎదుర్కొంటున్నాయి. ప్రస్తుతం 22 క్యారెట్ల గ్రాము బంగారం రూ. 7,100కి అమ్ముడవుతుండగా, 24 క్యారెట్ల ధర రూ. 7,745గా ఉంది. దీపావళి తర్వాత డిమాండ్ తగ్గడం, అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో డొనాల్డ్ ట్రంప్ విజయం, ఇజ్రాయెల్ %–% ఇరాన్ మధ్య యుద్ధ మేఘాలు తొలగడం వంటి కారణాలతో బంగారం ధరలు హెచ్చు తగ్గులు నమోదవుతున్నాయి. మరి 2025లో బంగారం ధర పెరుగుతుందా? తగ్గనుందా? అన్న అంశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంటోంది. ప్రస్తుత అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావంతో.. 2025లో బంగారం ధరలు తగ్గే అవకాశముందని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ (%ఔ+జ%) అంచనావేస్తోంది. డబ్ల్యుజిసి చేసిన ఈ ప్రకటన వినియోగదారులకు కాస్త ఊరట కలిగిస్తోంది.

2025లో బంగారం ధర ఎలా ఉంటుందో, బంగారం ధర తగ్గుతుందని చెప్పడానికి గల కారణాలను నిశితంగా పరిశీలిద్దాం.

గత నవంబర్ నెలలోనే బంగారం ధరలో తీవ్ర హెచ్చు తగ్గులు నమోదయ్యాయి. అంటే, నవంబర్ ప్రారంభంలో ఒకే వారంలో తీవ్ర క్షీణత నమోదుకాగా.. నవంబర్ చివరిలో ఒకే వారంలో తీవ్ర పెరుగుదల నమోదయ్యింది. నవంబర్ 5న అమెరికా ప్రెసిడెంట్ ఎన్నికలు జరగ్గా.. డోనాల్డ్ ట్రంప్ అధ్యక్షుడిగా ఎన్నికవడంతో బంగారం ధర ఒక్కసారిగా పడిపోయింది. డాలర్ విలువ పుంజుకోవడమే దీనికి కారణం. అయితే నవంబర్ 19 నుంచి 24 మధ్య కాలంలో బంగారం ధర మళ్లీ పెరిగింది. బంగారం ధరలపై వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఏం చెబుతోంది? గత కొన్ని నెలలుగా బంగారం ధర తీవ్ర హెచ్చుతగ్గులను ఎదుర్కొంటుండగా.. వచ్చే ఏడాది 2025కు సంబంధించి వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ ఓ కీలకమైన అంచనాను విడుదల చేసింది. 2025లో బంగారం ధర మెల్లగా పెరుగుతుందని లేదా బంగారం ధర తగ్గే అవకాశాలున్నాయని అంచనావేసింది. అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ఎన్నికైనందున, ఆయన జనవరి 20, 2025న అమెరికా అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ సమయంలో, ప్రపంచ పెట్టుబడిదారుల దృష్టి డాలర్‌పై ఉంటుంది. దీని వల్ల బంగారం ధర తగ్గే అవకాశం ఉందని విశ్లేషించింది. ట్రంప్ అమెరికా అధ్యక్ష పగ్గాలు చేపడితే స్టాక్ మార్కెట్లలో పెట్టుబడులకే మదుపర్లు మళ్లీ మొగ్గుచూపే అవకాశం ఉంది. అయితే అంతర్జాతీయంగా నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో మార్పు వస్తే మాత్రం బంగారం ధరకు మళ్లీ రెక్కలు వచ్చే అవకాశం లేకపోలేదు. ప్రపంచంలోని పలు దిగ్గజ బ్యాంకులు కూడా ఇదే అంచనావేస్తున్నాయి.

# బాక్సింగ్ డే టెస్టు మ్యాచ్‌కు టీమిండియా జట్టు ఇదే.




భారత్, ఆస్ట్రేలియా టెస్టు సిరీస్ ఇప్పుడు కీలక దశకు చేరుకుంది. న్యూజిలాండ్‌ను క్లీన్‌స్వీప్ చేయడంతో భారత్‌కు ఫైనల్‌కు వెళ్లడం కష్టంగా మారింది. కాబట్టి భారత్ ఫైనల్స్‌కు అర్హత సాధించాలంటే నాలుగు, ఐదో టెస్టుల్లో విజయం సాధించాలి. నాలుగో టెస్టు డిసెంబర్ 26 నుంచి ప్రారంభం కానుంది. మెల్‌బోర్న్ పిచ్‌ను అంచనా వేస్తూ ఆస్ట్రేలియా ఇప్పటికే ప్లేయింగ్ 11ని ప్రకటించింది. ఇదిలా ఉంటే నాలుగో టెస్టుకు టీమిండియాలో మార్పు ఖాయంగా కనిపిస్తోంది. జస్ప్రీత్ బుమ్రా తప్ప, తొలి మూడు టెస్టుల్లో బౌలర్లు ఎవరూ ప్రభావం చూపలేకపోయారు. కాబట్టి రోహిత్ శర్మ అదనపు స్పిన్ ఆల్ రౌండర్‌కు మెల్‌బోర్న్ టెస్టులో అవకాశం ఇచ్చే అవకాశం ఉంది. నాలుగో టెస్టులో వాషింగ్టన్ సుందర్‌కు చోటు దక్కే అవకాశం ఉంది. టీమ్ ఇండియా ప్లేయింగ్ %శ×%లో రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్ ఆల్ రౌండర్లుగా కనిపిస్తారు. జస్ప్రీత్ బుమ్రా, ఆకాశ్ దీప్, మహ్మద్ సిరాజ్ కూడా ఫాస్ట్ బౌలర్లుగా బరిలోకి దిగనున్నారు.

ఆల్ రౌండర్ నితీష్ కుమార్ రెడ్డిని మూడో టెస్టుకు తప్పించే అవకాశం ఉంది. ఎందుకంటే యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్ చక్కటి ప్రదర్శన కనబరించారు. మరోవైపు శుభమన్ గిల్ స్థానం కూడా చిక్కుల్లో పడింది. ఎందుకంటే నాలుగో టెస్టు మ్యాచ్‌లో రోహిత్ శర్మ ఓపెనింగ్ చేసే అవకాశం ఉంది. కాబట్టి శుబ్‌మన్ గిల్‌ను మినహాయిస్తే, నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్ ఇద్దరూ అవకాశం పొందవచ్చు. భారత్ ప్రాబబుల్ ప్లేయింగ్ 11: యశస్వి జైస్వాల్, కేఎల్ రాహుల్, శుభ్‌మన్ గిల్/నితీష్ కుమార్ రెడ్డి, విరాట్ కోహ్లీ, రిషబ్ పంత్, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా, వాషింగ్టన్ సుందర్, జస్ప్రీత్ బుమ్రా, ఆకాష్ దీప్, మహ్మద్ సిరాజ్.

ఆస్ట్రేలియా ప్లేయింగ్ ఎలెవన్: ఉస్మాన్ ఖవాజా, సామ్ కాన్స్టాన్స్, మార్నస్ లాబుషాగ్నే, స్టీవ్ స్మిత్, ట్రావిస్ హెడ్, మిచెల్ మార్ష్, అలెక్స్ కారీ (వికెట్ కీపర్), పాట్ కమిన్స్ (కెప్టెన్), మిచెల్ స్టార్క్, నాథన్ లియోన్, స్కాట్ బోలాండ్

Printed published and owned by Godishala Somaiah published from # 15-76,Medipally, Ghatkesar,Ranga reddy,Dist,Printed at Sri SehaSai Printers,IDA BalaNagar, Hyderabad,Editor : Godishala Somaiah,email:nhnews24@gmail.com,ph 9912580066,RNI APTEL/2012/45237..